Andhra prabha Dt- 10/06/18



# హేళనలు భరించి... మెట్రో సాధించాం

● మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: దేశమంతటా మెట్రో వచ్చినా హైదరాబాద్‌లో మెట్రోరైల్ రాదంటూ చాలామంది అనేక అనుమానాలు వ్యక్తం చేశారని, హేళన చేస్తూ మాట్లాడారని, కానీ తాను ఎప్పుడు కనాడా అధైర్య పడలేదని, వెనకడుగు వేయలేదని హైదరాబాద్ మెట్రోరైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి స్పష్టం చేశారు. పట్టుదలతో శ్రమించి అసాధ్యాన్ని నుసాధ్యం చేసి చూపించామన్నారు. పీపీపీ పద్ధతిలో రూ. 14వేల కోట్ల భారీ ప్రాజెక్టును దేశంలో ఏ రాష్ట్రం కూడా చేపట్టలేదని, ఇది రాష్ట్రానికే గర్వకారణమని అన్నారు. హెచ్ఎంఆర్, ఎల్ అండ్ టీ అధికారుల నిరంతరం శ్రమతోనే మెట్రోరైలు పట్టాలెక్కిందన్నారు. మొదటి దశ తొలి కారిడార్‌లోనే 30 కిలోమీటర్ల కారిడార్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా మెట్రోలో మెరుగైన సౌకర్యాలను ప్రయాణి కులను అందిస్తున్నామన్నారు. మెట్రో పనుల్లోనూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వల్లే హైదరాబాద్ మెట్రోరైల్‌కు దేశంలోనే ఒక ప్రత్యేకత ఏర్పడిందన్నారు. ఇప్పుడు హైదరాబాద్ మెట్రో ఇతర రాష్ట్రాల మెట్రో ప్రాజెక్టులకు రోల్ మోడల్‌గా మారిందన్నారు.

## అక్టోబర్‌లో హైటెక్‌సిటీకి మెట్రో

అమీర్‌పేట-ఎల్బీనగర్ మార్గంలో ఎలక్ట్రిసిటీ టెస్ట్ రన్ జరుగుతోందన్నారు. జూలై చివరి నాటికి ట్రయల్ రన్ పూర్తి చేసి ఆగస్టులో ప్రారంభిసామని చెప్పారు. అమీర్‌పేట-హైటెక్ సిటీ మార్గాన్ని అక్టోబర్‌లో ప్రారంభిస్తామన్నారు. జేబీఎస్- ఎంజీబీఎస్ మార్గం వచ్చే మార్చిలోపు పూర్తి చేస్తామని తెలిపారు. పాతబస్తీలో మెట్రో కోసం భూసేకరణపై చర్చలు జరుగుతు న్నాయని వివరించా రు. మెట్రో రెండో దశలో అన్ని ప్రధాన ప్రాంతాల నుంచి విమానాశ్రయానికి అనుసంధానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ విభాగం ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, రోడ్డు సేఫ్టీ అథారిటీ చైర్మన్ ,డీజీపీ కృష్ణప్రసాద్ పాల్గొని ప్రసంగించారు.